

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 430 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 12 జూలై 2025 | వెల : 4/-

- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం
- ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది.
- ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం




# సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ

హైదరాబాద్

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపింది, దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక పూర్తి చేసింది. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది. 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ, 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త - మిగతా3లో

### అయ్యా రేవంత్.. 400 ఏళ్ల కింద
## కట్టిన ప్రాజెక్ట్‌లు నీవేనా?

- దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారని
- నీళ్ల విషయంలో కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేసింది
- 50ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీవి.. అవే మోసాలు, అవే అబద్ధాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పినవన్నీ అబద్దాలే
- 'ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.



హైదరాబాద్

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. నీళ్ల విషయంలో కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేసింది. 50ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీవి.. అవే మోసాలు, అవే అబద్ధాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పినవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా? - మిగతా3లో

## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

- హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఫోకస్
- హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ
- ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది
- సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు

## అసెంబ్లీకి కాదు.. జనాల్లోకి రావడం లేదు

- కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ ఏమి లేదు
- అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నాం
- అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయం
- రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుంది
- సన్నం బియ్యం పథకం విజయవంతమైంది
- తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదు
- అలాంటి రామచందర్ రావుకు అధ్యక్ష పదవా?.. బీజేపీపై భట్టి సీరియస్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన జనాల్లోకి సైతం వెల్లడం లేదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జనాల్లోకి వెళ్తున్నారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోయాయంటూ మండిపడ్డారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ ఏమి లేదని స్పష్టం చేశారు. - మిగతా3లో



## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?

- సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు
- అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదు
- భారత్‌కే నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది.
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు



## బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర

- ఈసీపై రాహుల్ విమర్శలు
- బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోంది
- మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారు
- ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర

## భారీ భవనాల నిర్మాణంలో పర్యావరణానికి పెద్దపీట వేయాలి



- గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది
- హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200పైగానే ఉన్నాయి
- మరో 250 భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని, ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని సివిల్ ఇంజినీర్లను కోరారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్, హైదరాబాద్ శాఖ - మిగతా3లో

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.
- మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని హెచ్చరించిన కేంద్రం
- గత ఏడు నెలల్లో 310కి పైగా లొంగిపోయిన మావోయిస్టులు





## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

- భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది
- తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలి
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## గత ప్రభుత్వంలో బస్తీలు అభివృద్ధి చెందలేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో బస్తీలు, కాలనీల అభివృద్ధి చెందలేదు
- గత ప్రభుత్వంలో నేతలు తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లో మాత్రమే వివక్షపూరితంగా అభివృద్ధి చేసుకున్నారు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం రూ.5 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని వెంగళ్‌రావు నగర్‌లో - మిగతా3లో

## రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- రాజాసింగ్‌ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు
- ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు
- ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల



# బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర



**భువనేశ్వర్:** అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బీహార్‌లో 'ఎన్నికల చోరీ' కి ఈసీ కుట్ర పన్నుతోందని అన్నారు. భువనేశ్వర్‌లో శుక్రవారంనాడు జరిగిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడుతూ, బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోందని అన్నారు. మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 'రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోంది. నిన్న నేను బీహార్‌లో ఉన్నాను. మహారాష్ట్రలో ఏవిధంగా అయితే ఎన్నికల చోరీ జరిగిందో బీహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర చేస్తోంది. ఈసీ ఏ పని చేయాలో అది చేయకుండా బీజేపీ వింగ్ తరహాలో పనిచేస్తోంది' అని రాహుల్ విమర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమికి జరిగిన నష్టంపై మాట్లాడుతూ, కొత్తగా కోటి మంది ఓటర్లను అప్పుడు చేర్చారని అన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్తగా కోటి ఓటర్లు వచ్చి చేరారని, వీళ్లంతా ఎవరో ఎక్కడి నుంచి వచ్చారో ఎవ్వరికీ తెలియదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, వీడియోగ్రఫీ తమకు ఇవ్వాల్సిందిగా ఎన్నోసార్లు ఈసీని కోరినా నిరాకరించిందని చెప్పారు.

**ఒడిసా సర్కార్‌పై విమర్శలు**

పేద ప్రజలను ఒడిశా ప్రభుత్వం దోచుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఇంతకుముందు బీజేడీ ప్రభుత్వం, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అదే పని చేస్తున్నాయని అన్నారు. ఒకవైపు ఒడిశా పేద ప్రజలు, దళితులు, వెనుకబడిన తరగతులు, రైతులు, కార్మికులు ఉంటే మరోవైపు ఐదారుగురు బిలియనీర్లు, బీజేపీ ప్రభుత్వం ఉన్నాయని చెప్పారు. వీరి మధ్య పోరాటం కొనసాగుతూనే ఉందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కరు మాత్రమే దీనిపై పోరాడుతున్నారని చెప్పారు.

**గౌతమ్ అదానీ కోసమే రథాలను ఆపారు..**

రథయాత్ర సందర్భంగా పూరీ జగన్నాథుని రథాలను గౌతమ్ అదానీ కోసమే ఆపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఒడిశా ప్రభుత్వాన్ని అదానీ నడుపుతున్నారు. అదానీ నరేంద్ర మోదీని నడుపుతున్నారు. జగన్నాథుని రథాలను లాగుతున్నప్పుడు లక్షలాది మంది అందులో పాల్గొన్నారు. అప్పుడొక డ్రామా జరిగింది. అదానీ, ఆయన కుటుంబ సభ్యుల కోసం రథాలను ఆపారు. దీనిని బట్టే ఒడిశా ప్రభుత్వం గురించి అందరూ అర్థం కోవచ్చుకోవచ్చు' అని రాహుల్ చెప్పారు.

## అమెరికాలో.. 1300 మంది దౌత్యవేత్తలు,

# సివిల్ సర్వెంట్ల తొలగింపు!



ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలో ఉద్యోగాల కుదింపు ప్రక్రియ మళ్లీ మొదలైంది. తాజాగా విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన ట్రంప్ యంత్రాంగం.. 1300 మంది ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలిసింది. వీరికి లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు సివిల్ సర్వెంట్లు 120 రోజులపాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయమే ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో పాటు వీరి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విభాగంలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ యజ్గెర్డీ పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే యూఎస్ఎయిడ్, రెవెన్యూ సర్వీసెస్‌తోపాటు అనేక విభాగాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. అయితే, ట్రంప్ దూకుడుకు కొన్ని స్థానిక న్యాయస్థానాల్లో చుక్కెదురు కాగా.. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ కోతలకు మార్గం సుగమం చేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను ట్రంప్ యంత్రాంగం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# అక్కడ కేజీ చక్కెర రూ.7వేలు.. లీటర్ పెట్రోల్ రూ.2 వేలు!



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర యుద్ధంతో ఆర్థికంగా కుదేలైన గాజాలో పరిస్థితులు దారుణంగా మారినట్లు తెలుస్తోంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు కరెన్సీ కష్టాలు తీవ్రమయ్యాయి. యుద్ధం నేపథ్యంలో అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయకుండా పోవడంతో తాజా పరిస్థితి తలెత్తింది. రోజువారీ ఖర్చులకు అవసరమైన నగదు కోసం మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోంది. గతంలో ఐదు శాతం కమీషన్ తీసుకున్న దళారులు ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని, దీంతో నిత్యవసరాలు కొనేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పాలస్తీనా వాసులు వాపోతున్నారు. సాధారణంగా గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను ఉపయోగిస్తారు. అయితే, యుద్ధం నేపథ్యంలో పాలస్తీనియన్లకు నగదు సరఫరాను టెల్ అవీవ్ నిలిపి వేసింది. ఇలా ఓవైపు కొత్త కరెన్సీ నిలిచిపోగా.. చిరిగిపోయిన, పాడైన నోట్లను వ్యాపారులు అనుమతించకపోవడం స్థానికులకు మరింత ఇబ్బందిగా మారింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, భారీ నిరుద్యోగిత, పొదుపు చేసుకున్న డబ్బు కూడా ఖర్చు కావడం వంటివి ఆయా కుటుంబాలపై మరింత భారాన్ని మోపుతున్నాయి.

**నగదు కొరత ఎందుకు..?**

హమాస్ ఆయుధాల కొనుగోలు సామర్థ్యాన్ని తగ్గించడంలో భాగంగా ఇజ్రాయెల్ గాజాలోకి నగదును నిలిపివేసినట్లు సమాచారం. ఇదే సమయంలో స్థానికంగా ఉండే సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి డబ్బులు ఉపసంహరించుకొని దేశం విడిచి వెళ్లిపోయారనే వాదన ఉంది. విదేశీ వ్యాపారులు కూడా వస్తువుల విక్రయాలకు నగదునే డిమాండ్ చేస్తుండటం కొరతకు కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న బ్రోకర్లు షెకెల్స్‌ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ తీసుకుంటున్నారు. ప్రారంభంలో ఐదు శాతం తీసుకోగా.. ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని స్థానికులు వాపోతున్నారు. నిత్యావసరాలు కొనేందుకు భారీగా చెల్లించాల్సి వస్తోందన్నారు.

**కేజీ చక్కెర రూ.7వేలు..**

"రవాణాతోపాటు కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరం. దీని కోసం అన్నీ అమ్ముకోవాల్సి వస్తోంది. పిండి, ఆహారపదార్థాలు కొనేందుకు నా బంగారాన్నే అమ్మేశా" అని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాప్ యజమాని వాపోయారు. యుద్ధంతో తన వ్యాపారమంతా నాశనమైందన్న ఆయన.. ప్రస్తుతం కుటుంబ పోషణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయితే, ఇప్పుడది 12 డాలర్లకు పెరిగిందన్నారు. చక్కెర ధర భారీగా పెరిగిపోయిందని, యుద్ధానికి ముందు కిలో ధర 2 డాలర్లుగా ఉండగా ఇప్పుడది 80-100 డాలర్లు పలుకుతోందని మరో స్థానికుడు పేర్కొన్నాడు. లీటరు పెట్రోల్ 25 డాలర్లుగా ఉందని చెప్పాడు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2024 చివరలో గాజాలో 80 శాతం మంది నిరుద్యోగులే ఉండగా.. ఇప్పుడది మరింత ఎక్కువైంది. గతేడాది అక్కడ ద్రవ్యోల్బణం 230 శాతం పెరిగింది. అయితే, ఈ ఏడాది జనవరిలో కాల్పుల విరమణతో అది స్వల్పంగా తగ్గినప్పటికీ.. ఒప్పందం నుంచి ఇజ్రాయెల్ వైదొలగడంతో మళ్లీ భారీగా పెరిగింది. మరోవైపు నగదు సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు చేపట్టిన పాలస్తీనా వాణిజ్య విభాగం.. గతేడాది డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. అయితే, అది కొంత మందికే చేరువైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి

# ఆరేళ్ల పాపను పెళ్లాడాడు.. మూడేళ్లు ఆగాలన్న సర్కారు!



**తాలిబన్ల అఫ్గాన్‌లో ఘోరం**

తాలిబన్ల అఫ్గానిస్తాన్‌లో బాల్య వివాహాలు నానాటికీ విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఆ ఘోరాల పరంపరకు పరాకాష్ట వంటి ఉదంతం తాజాగా దక్షిణ అఫ్గాన్‌లో చోటుచేసుకుంది! 45 ఏళ్ల వయసున్న ఓ ప్రబుద్ధుడు ఆరేళ్ల పాపను పెళ్లాడాడు. కాసుల కక్కుర్తితో తండ్రే ఆ చిన్నారిని పెళ్లి పేరిట ఇలా సదరు కామాంధునికి కట్టబెట్టాడట. ఇదే ఘోరమంటే, దీనిపై తాలిబన్ సర్కారు మరీ అరాచకంగా స్పందించింది. 'నువ్వు చేసిన పని మమ్మల్ని షాక్‌కు గురి చేసింది. అంత చిన్న వయసు పాపను పెళ్లాడకుండా ఉండాల్సింది. కనీసం తనకు తొమ్మిదేళ్లు వచ్చేదాకా, అంటే మరో మూడేళ్ల దాకా కాపురానికి తీసుకెళ్లడానికి వీల్లేదు' అని సదరు నవ వరుడిని ఆదేశించింది. అతనితో పాటు పాప తండ్రిని లాంఛనంగా అరెస్టు చేసింది. అమెరికాకు చెందిన అఫ్గాన్ సంస్థ ఏఎంయూ.టివి ఈ మేరకు పేర్కొంది. మనవాడికి అప్పటికే రెండు పెళ్లిళ్లయ్యాయట. పాప ప్రస్తుతానికి తల్లి దగ్గరే ఉన్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. ఇదెక్కడి పాడు పని అంటూ సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగుతోంది. చిన్న పాప పక్కన పెళ్లి దుస్తుల్లో ఉన్న వరుని ఫొటోలు వైరల్‌గా మారాయి. మానవ హక్కుల సంఘాలు కూడా తాలిబన్ల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నాయి.

**రూపురేఖలను బట్టి రేటు!**

అఫ్గాన్‌లో అమల్లో ఉన్న దుర్మార్గమైన వాల్వార్ సంప్రదాయం మేరకు ఈ పెళ్లి జరిగింది. ఇందులో వధువు శరీరాకృతి, చదువు తదితరాల ఆధారంగా తనకు ధర నిర్ణయిస్తారు. అది చెల్లించిన వాడికిచ్చి పెళ్లి చేస్తారు. 2021లో తాలిబన్లు అఫ్గాన్‌ను హస్తగతం చేసుకున్న నాటినుంచీ బాల్య వివాహాలు పెచ్చరిల్లాయి. దుర్భర దారిద్ర్యం దీనికి తోడైంది. పిల్లలను పెంచలేక తల్లిదండ్రులు ఇలా ఆడపిల్లలను పెళ్లి సాకుతో అయినకాడికి అమ్ముకుంటున్నారు. దేశంలో అమ్మాయిలకు అసలు కనీస వివాహ వయసు నిబంధనే లేదు. అమ్మాయిల చదువుపై నిషేధం విధించడంతో అఫ్గాన్‌లో కొన్నేళ్లుగా బాల్య వివాహాలు దేశంలో ఏకంగా 45 శాతానికి పెరిగినట్టు ఐరాస నివేదిక పేర్కొంది.

## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చత్తీస్‌గఢ్:** తమతో చర్చలు జరపాలన్న మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విడతల వారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. తాజాగా మరో 22 మంది మావోయిస్టులు లొంగిపోఆయరు. ఈరోజు(శుక్రవారం,. జూలై 11) నారాయణపూర్ ఎస్పీ ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన 22 మంది మాదోయిస్టుల్లో 8 మంది మహిళలున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 37 లక్షల రివార్డ్ ఉంది. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు సరెండర్ అవుతున్నారు. గత నెలలో కొత్తగూడెం ఎస్పీ ముందు 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులున్నారు. గత ఏడు నెలల్లో 310కి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేతలు ఎక్కడున్నారు.. వారి కదలికలు ఎలా ఉన్నాయనే దానిపై పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం మానవ వనరులతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. ఈ క్రమాన అనేక మంది అగ్రనేతలకు సంబంధించిన జాడ తెలిసిన వెంటనే కూంబింగ్ మొదలుపెట్టారు. మావోలకు పట్టున్న ప్రాంతాల నుంచి వారిని బయటకు రప్పించేలా వ్యూహాత్మకంగా సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. భద్రతా దళాలకు ప్రతికూల పరిస్థితులు తక్కువగా ఉండే చోటుకు మావోలు వచ్చాక కూంబింగ్ తీవ్రతరం చేశారు. ఈ ఏడాది అగ్రనేతలు చనిపోయిన ఎదురుకాల్పుల్లో ఈ తరహా వ్యూహాలనే ఎక్కువగా అమలు చేసినట్టు సమాచారం. ఇదే మాదిరి మడావి హిడ్మా, బార్సే దేవా విషయంలోనూ పది రోజుల కిందట ఆపరేషన్ మొదలైనట్టు తెలుస్తోంది.

## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం



**భువనేశ్వర్:** భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.

## హమాస్‌కు ఇది హనీమూన్ పీరియడ్..

## నెతన్యాహు స్ట్రాంగ్ వార్నింగ్



**టెలీ అవీవ్:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణలో భాగంగా బందీల విడుదల సక్రమంగా జరగని పక్షంలో హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తాజాగా హమాస్ చెరలో ఉన్న బందీల కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం, నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ చెరలో ఉన్న బందీలను కచ్చితంగా తిరిగి తీసుకువస్తాం. తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలో సాధ్యమైనంత వరకు బందీలను విడిపిస్తాం. హమాస్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ఇంకా ముగియలేదు. తాత్కాలిక కాల్పుల విరమణ మా ప్రభుత్వ అంతిమ లక్ష్యాన్ని సాధించకుండా నిరోధించింది. ఇరాన్‌పై చారిత్రాత్మక విజయం తర్వాత హమాస్ విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాతో చర్చలు జరిపారు. అందులో భాగంగానే ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించింది. చర్చల తర్వాత 60 రోజుల కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని తెలిపాం. గాజాలో పూర్తి నిరాయుధీకరణ, సైనికీకరణను తొలగించడం, బంధీలను విడుదల చేయడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. 60 రోజుల సమయంలో ఇవన్నీ జరిగితే ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేయదు. ఒకవేళ హమాస్ కనుక మళ్లీ కాల్పులు విరమణను ఉల్లంఘిస్తే.. ఈసారి ఇజ్రాయెల్ దాడులు మరింత బలంగా ఉంటాయి. హమాస్‌ను లేకుండా చేసి ఇజ్రాయెల్ భద్రతను పునరుద్ధరించే వరకు మేము ఆగము' అని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు చాలా గొప్ప విజయాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ యోధుల ధైర్యసాహసాల కు ధన్యవాదాలు. మేము హమాస్ సైనిక సామర్థ్యాలను చాలావరకు నిర్వీర్యం చేశాం. హమాస్ విషయంలో మేము దౌత్యం, సైనిక శక్తి కలయిక ద్వారా పనిచేయాలనుకుం టున్నాము. దౌత్యం పని చేయకపోతే సైనిక శక్తి తమ పని తాము చూసుకుంటుందని హెచ్చరించారు. ఏదో ఒక విధంగా ఇజ్రాయెల్ అనుకున్న లక్ష్యాన్ని చేరుతుందని స్పష్టం చేశారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం పంపిణీ





**బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో నిర్వాహణ**

**బెల్లంపల్లి,జూలై11(సూర్య రేఖ)** హెూం శాఖ సలహా మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు నల్లుల సంగీత ఆధ్వర్యంలో బెల్లంపల్లి శివాలయం లో ప్రత్యేక పూజలు జరిపించారు. హెూం శాఖ సలహా మంత్రి బండి సంజయ్,వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు జరిపించి,అనంతరం భక్తులకు పులిహెూర, దద్దోజనం,సదుపాయాలు ఏర్పాటు చేసారు.వారికి భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి కాదు.. జనాల్లోకి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు. అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుందని చెప్పారు. సన్నం బియ్యం పథకం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలోగా రేషన్ బియ్యం పక్క దారి పట్టడం లేదని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మీ పేరిట చేపట్టిన ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు వేల బస్సులు కొనేందుకు తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని వివరించారు. ఇక ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయన్నారు. మూసి సుందరీకరణ తమ ప్రభుత్వం హయంలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుందని ఆయన కుండ బద్దలు కొట్టారు. అందుకు సంబంధించి అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుందన్నారు.

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో చోటు చేసుకున్న సిగాచి సంస్థలో ప్రమాదంపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్



కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పని తీరు పట్ల ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

**అలాంటి రామచందర్ రావుకు అధ్యక్ష పదవా?..**
**బీజేపీపై భట్టి సీరియస్**

ఢిల్లీ: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. దళితులు, గిరిజనులను వేధించిన వారికి బీజేపీ ఉన్నత పదవులు ఇస్తుందనే దానికి తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకమే ఉదాహరణ అంటూ భట్టి విమర్శలు చేశారు.

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'హెచ్‌సీయూలో రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావు కారణం. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవితో రివార్డు ఇచ్చారు. బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలి. రోహిత్ వేముల ఆత్మహత్యకి కారణమైన సుశీల్ కుమార్‌కి ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చారు. ఇది వ్యవస్థాగత హత్య. ఏబీవీపీ నాయకులతో కలిసొచ్చి రామచందర్ రావు ధర్నా చేశారు. ఢిల్లీ నుంచి రామచందర్ రావు పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి రోహిత్ వేములను డిస్మిస్ చేయించారు. దేశ ద్రోహం కేసులు పెట్టించారు. ఈ వేధింపులకు వ్యతిరేకంగా రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ ఆదేశించారు. రోహిత్ వేముల కేసును రీ ఓపెన్ చేస్తున్నాం. కోర్టు అనుమతి కోసం అభ్యర్థన పెట్టాం. దోషులకు తగిన శిక్షలు పడాలి. ప్రతీ ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి ఉండాలి. వివక్ష ఉండకూడదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ..'రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన వారికి బీజేపీ రివార్డులు ఇస్తోంది. రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చింది. బీజేపీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను పక్షపాతంతో ఫెయిల్ చేస్తున్నారు అని సంచలన ఆరోపణలు చేశారు.

# 'అయ్యా రేవంత్.. 400 ఏళ్ల కింద కట్టిన ప్రాజెక్ట్‌లు నీవేనా?'

-మొదటిపేజీ తరువాయి


అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు బీఆర్‌కే భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ..'ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్‌కు అవగాహన లేదని బాధతో చెప్తున్నా. 299 టీఎంసీల పేరుతో శాశ్వత ఒప్పందం అని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి చేతకాక కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారు.

**చంద్రబాబుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారా..**

శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే సెక్షన్-3పై ఎందుకు పోరాటం చేస్తారు?. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారు. కేంద్రంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం మాత్రమే వినియోగిస్తారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను సాధించాలని కోరుతున్నాను. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారు.. చాలా బాధతో చెప్తున్నాను. కృష్ణా నదిని దోచుకో అని రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని నేను బయటపెట్టిన తర్వాత సీఎం మాట మార్చారు.

నిజాం కట్టినవీ నీవేనా..

సీఎం రేవంత్‌కి ఎలాగూ తెలియదు.. ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలియదు అంటే బాధేస్తోంది. చంద్రబాబు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా?. 573 టీఎంసీలు చాలని



ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానం. 400 ఏళ్ల కింద కాకతీయ, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే.. బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.

తుమ్మిడిహట్టి నుంచి బ్యారేజీ మార్పుపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని తప్పుపడుతున్నారు. కేంద్రం అనుమతి ఇచ్చింది.. దీనిపై కేంద్రాన్ని ప్రశ్నించు. ఎనిమిదేళ్లలో 160 టీఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. దీనిపై అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ కట్టించారా?. మీరు ఏమీ చేయకుండానే నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు.. ఆరు శాతం నీళ్లను తక్కువగా వాడారు' అని చెప్పుకొచ్చారు.

**రేవంత్ రెడ్డిది అతి తెలివి..!**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి తెలివి ప్రదర్శిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సాగునీటి పంపిణీ విషయంలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఉమ్మడి ఏపీలో 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి పుట్టక ముందు ముత్తాత పుట్టక ముందు ఉన్న ఆయకట్టును కూడా కాంగ్రెస్‌లో కలుపుకున్నడు. 400 ఏండ్ల కింద కాకతీయ రెడ్డి రాజులు కట్టించిన చెరువులు కూడా కాంగ్రెస్ చేసిందా..? నిజాంలు కట్టిన ప్రాజెక్టులు కూడా అందులో కలుపుకున్నడు. ఎన్నో ప్రాజెక్టులు గోదావరి, కృష్ణా 1956 ముందు తెలంగాణ ప్రాంతంలో ఉన్నయి. 16 లక్షల ఎకరాలకు ఏపీ ఏర్పాటుకు ముందే నీటి పారుదల సౌకర్యం ఉంది. ఇది కూడా కలుపుకొని 54 లక్షల ఎకరాలకు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. 1956లో రాష్ట్ర బడ్జెట్ 19 కోట్లు, ఆనాటి వంద రూపాయలు ఈనాటి 10,434 రూపాయలకు సమానం. ఆనాటి రూపాయి నేడు 104 రూపాయలకు సమాధానం. బీఆర్ఎస్ హయాంలో 17 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, 31 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేసాం. మొత్తం 48లక్షల ఎకరాలకు సాధించినం. ప్రజల్ని తప్పుదోవ పట్టించే అతి తెలివి ఉపయోగించి, పదేండ్లు కాంగ్రెస్ పాలించింది, ఇచ్చిన ఆయకట్టు కేవలం కొత్త, స్థిరీకరణ కలిపి ఆరు లక్షల ఎకరాలు మాత్రమే. మేము ఇచ్చింది 48 లక్షలు, పదేండ్ల కాంగ్రెస్ ఇచ్చింది ఆరు లక్షల ఎకరాలు మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు.

# నీలమణిపై మక్కువ.. హైదరాబాదీ నవాబ్‌కు టోకరా!

**హైదరాబాదీ నవాబ్‌ను మోసం చేసిన కాశ్మీరీలు**
**రూ.3 కోట్లు తీసుకుని నకిలీది అంటగట్టిన వైనం**
**ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన జమ్మూ పోలీసులు**
**రూ.65 లక్షలు రికవరీ.. ఆస్తుల స్వాధీనానికి సన్నాహాలు**

కాశ్మీర్‌లోని కుస్తావ్ జిల్లాలోని పాడ్డర్ ప్రాంతంలోని ఎత్తైన పర్వతాల్లో దొరికే నీలమణికి ప్రపంచంలోనే మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా చేసుకున్న ఇద్దరు కాశ్మీరీలు హైదరాబాద్‌కు చెందిన నవాబ్ మీర్ ఫిరాసత్ అలీ ఖాన్‌కు రూ.3 కోట్ల మేర టోకరా వేశారు. గత ఏడాది జరిగిన ఈ మోసంపై ఆయన జమ్మూలోని బహుఫోర్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీన్ని దర్యాప్తు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.65 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని కోర్టు ద్వారా బుధవారం నవాబ్ మీర్ ఫిరాసత్‌కు అందించారు. అలీ ఖాన్‌కు విలువైన మణులు, రత్నాలు సేకరణ హాబీగా ఉంది. దీనికోసం ఆయన దేశ విదేశాలకు చెందిన వ్యాపారులను సంప్రదిస్తుంటారు. ఈ విషయం తెలిసిన జమ్మూలోని రాజౌరికి చెందిన మహ్మద్ రాయజ్, పూంచ్ వాసి మహ్మద్ తాజ్ ఖాన్ పథకం ప్రకారం ఫిరాసత్‌ను సంప్రదించారు. పలుమార్లు హైదరాబాద్ వచ్చిన వెళ్లిన వారు తమ వద్ద విలువైన నీలమణి, అలాంటి మణులతో చేసిన ఆభరణా లు ఉన్నాయంటూ నమ్మబలికారు. తొలుత ఓ మణి ఖరీదు చేయడానికి ఆసక్తి చూపిన ఫిరాసత్ రూ.3 కోట్లు చెల్లించారు. అతడిని గత ఏడాది నవంబర్‌లో రాజౌరీకి పిలిపించిన వారు నకిలీ మణి అప్పగించారు. మరికొన్ని ఆభరణాల విక్రయం కోసం రూ.25 కోట్లకు బేరసారాలు చేశారు. ఆ ద్వయం అందించిన నీలమణిని పరీక్షించిన ఫిరాసత్ నకిలీదని గుర్తించారు. దీనిపై జమ్మూలోని బహు ఫోర్ట్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు నిందితుల కోసం వేట ప్రారంభించారు.

## రాజాసింగ్ రాజీనామా ఆమోదం



**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది. ఈ మేరకు సమాచారాన్ని ఆయనకు పంపించింది. దీంతో రాజాసింగ్ ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు. ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు లేఖ ఇవ్వాలని ఇప్పటికి బీజేపీ పెద్దలు స్పష్టం చేశారు. రాజాసింగ్ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని భావించారు. అయితే తన అనుచరులను కొందరు బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ అసంతృప్తితో 2025 జూన్ 30న ఆయన బీజేపీ పార్టీ సభ్యత్వానికి మరియు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజాసింగ్ పార్టీలో సీనియార్టీని పట్టించుకోలేదని, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని గతంలో పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ నాయకత్వం, ముఖ్యంగా కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు.రాజాసింగ్ జూన్ 30, 2025న తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సమర్పించారు. ఈ లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపగా, జూలై 11, 2025న రాజాసింగ్ రాజీనామాను పార్టీ అధిష్ఠానం ఆమోదించింది రాజాసింగ్ 2014, 2018, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా 2022లో బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు, కానీ 2023 అక్టోబర్‌లో ఎన్నికలకు ముందు సస్పెన్షన్ ఎత్తివేశారు. రాజాసింగ్ గతంలో కూడా 2017, 2018, 2021లో వివిధ కారణాలతో రాజీనామా ప్రకటనలు చేసినప్పటికీ అప్పట్లో ఆయనను పార్టీ నేతలు బుజ్జగించారు. కానీ ఆ సారి రాజీనామా ఆమోదించి ఇక ఆయనను భరించలేమన్న సంకేతాలు పంపారు. రాజాసింగ్ రాజీనామా తెలంగాణ బీజేపీలో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఆయన క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర నాయకత్వం ఆగ్రహంగా ఉంది. మరో వైపు ఆయన ఏ పార్టీలోనూ చేరే అవకాశాలు లేవు. ఆయనను చేర్చుకునేందుకు అన్ని పార్టీలు సంశయిస్తాయి. గతంలో శివసేన తెలంగాణ శాఖ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఏ శివసేన బాధ్యతలు తీసుకుంటారో ఆయనకే క్లారిటీ ఉండదు. అందుకే ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. సొంత పార్టీ పెట్టుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

**హైదరాబాద్ :** హెచ్‌సీఏ వ్యవహారంపై ఈడీ దృష్టి సారించింది. హెచ్‌సీఏలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది. సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేయనుంది. కాగా.. హెచ్‌సీఏ స్కామ్‌పై ఓవైపు సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఈ స్కామ్‌కు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెజర్ శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్బుబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్ చర్లపల్లి జైలులో ఉండగా.. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత చంచల్‌గూడా మహిళా జైలులో ఉన్నారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ కూడా ఫోకస్ పెట్టింది. ఇప్పటికే సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా ఈసీఐఆర్ నమోదు చేసే అవకాశం ఉంది. ఈసీఐఆర్ నమోదు చేయాలంటే ఇప్పటికే సీఐడీ దర్యాప్తు చేసిన ఆధారాలు కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలంటూ సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రెండు మూడు రోజుల్లోనే ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఈడీకి అందజేసిన తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈసీఐఆర్ నమోదు చేసి నిందితులకు నోటీసులు జారీ చేసి విచారణ జరిపే అవకాశం ఉంది. నిందితులకు బెయిల్ రాకుండా జైలులో ఉన్నట్లైతే పీటీ వారెంట్‌పై లేదా కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుని విచారించనున్నట్లు తెలుస్తోంది. హెచ్‌సీఏ వ్యవహారంలో మనీలాండరింగ్ ఏమన్నా ఉందా అనే దానిపై ఈడీ దృష్టిపెట్టే అవకాశం ఉంది.


## భారీ భవనాల నిర్మాణంలో పర్యావరణానికి పెద్దపీట వేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్స్ట్-జెన్ హై-రైజ్ బిల్డింగ్స్" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సును మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చిందని చెప్పారు. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనమన్నారు. హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200పైగానే ఉన్నాయని, మరో 250 భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో పర్యావరణానికి పెద్దపీట వేయాలని సూచించారు. కాంపోజిట్ స్టీల్ హై-రైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌తో కలిసి పని చేస్తామన్నారు. సంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు హామీ ఇచ్చారు.

## గత ప్రభుత్వంలో బస్తీలు అభివృద్ధి చెందలేదు

-మొదటిపేజీ తరువాయి



సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో బస్తీలు, కాలనీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నేతలు తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లో మాత్రమే వివక్షపూరితంగా అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారి, ప్రజాప్రతినిధులు, మంత్రుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కొంత మంది ఉప ఎన్నికల సమయంలోనే ఇక్కడికి వస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

పనులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు..

సమస్య చిన్నగా ఉన్నపుడే పరిష్కరించాలి..

అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదు..

ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదా.! జిహెచ్ఎంసి అధికారులపై అగ్రహం..

ప్రజల సమస్యల పరిష్కారానికి పర్యటిస్తా..

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి









**రాజేంద్రనగర్,జులై11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులలో భాగంగా శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను మధుబన్ కాలనీ,మధురనగర్,లలో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జలమండలి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం లక్ష్మీగూడ వాంబేకాలనీలో పర్యటించి భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లైన్ దెబ్బతిని రోడ్లుపై డ్రైనేజీ ప్రవహిస్తుండడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. సమస్య చిన్నగా ఉన్నపుడే పరిష్కరించి ఉంటే జఠిలమయ్యే అవకాశమే లేదన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. కాలనీల బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించేది లేదన్నారు.అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ జలమండలి మేనేజర్ ప్రసాద్ రాంకీ రాకేష్ జవాన్ శేఖర్,పార్టీ నాయకులు మాజీ అధ్యక్షుడు అడిగే జనార్ధన్,చిన్ రెడ్డి బుచ్చిరెడ్డి నర్సిరెడ్డి శ్రీనివాస్ సంపత్ బబ్లూ,లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి,రమేష్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రాజా వర్ధన్ రెడ్డి ఎన్ను శంకర్ రెడ్డి భూపతిరెడ్డి అంజి ఉత్తం కిషోర్ కొండల్,రమేష్ రెడ్డి,బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నుండి ప్రకృతి పరిరక్షణ వైపు పయనం





ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేయడంలో ముఖ్యమైన తేదీ జూలై 12. ఈ రోజును ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది ౦ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి. ఈ దినోత్సవం ద్వారా మనం ప్రజలలో అవగాహన పెంపొందించాలి, పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాల వైపు వారి దృష్టిని మళ్లించాలి. ఇది కేవలం సంబరంగా గడిపే రోజే అయినప్పటికీ, దీని వెనుక ఉన్న సందేశం విశ్వ వ్యాప్తి చెందాల్సినదిగా ఉంది. ప్లాస్టిక్ సంచుల వల్ల ఏర్పడుతున్న అపారమైన పర్యావరణ నష్టాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఆధునిక జీవన శైలిలో వేగవంతమైన వినియోగదారుల సంస్కృతి పర్యావరణాన్ని ఆపద లోకి నెట్టిన తరుణంలో, ప్రతి చిన్న మార్పు గొప్ప మార్పును కలిగించ గలదని ఈ దినోత్సవం మనకు తెలియ జేస్తోంది. ప్లాస్టిక్ అనేది ఆవిష్కరణగా కనిపించినా, కాలక్రమంలో అది విధ్వంసకరంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 కోట్ల టన్నులకు పైగా ప్లాస్టిక్ తయారవుతోంది. అందులో సుమారు 50% ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడి పారేసే విధంగా ఉంటుంది. వీటిలో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ అవుతుండగా, మిగిలినవి నేలలో, సముద్రాలలో శాశ్వతంగా పేరుకుపోతున్నాయి. భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 60 శాతం మాత్రమే సేకరించ బడుతుంది. మిగిలిన వాటిని వ్యవస్థాపితంగా నిర్వహించక పోవడం వల్ల అవి నేల, నీరు, గాలి తదితర మూలాలను కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ సంచులు సముద్ర జీవులకు మరణ ఘంటికలుగా మారాయి. ప్లాస్టిక్ తిన్న మత్స్యాలు, తాబేళ్లు, సముద్ర పక్షులు కోట్ల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉండే ప్రమాదం ఉన్నదని యూఎన్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్లాస్టిక్ మిగతా జీవజాలంతో పాటు మానవ ఆరోగ్యం పైనా కీడు చేస్తోంది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే కెమికల్స్ గాలి ద్వారా, నీటి ద్వారా మన శరీరం లోకి చేరి అనేక జీర్ణ, హార్మోనల్ సమస్యలకు దారి తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో పేపర్ సంచులు ప్రకృతి మిత్రంగా, సమాజానికి మేలు చేసే మార్గంగా అభివృద్ధి చెందుతున్నాయి. పేపర్ బ్యాగులు పూర్తిగా బయో డిగ్రేడబుల్, అంటే తక్కువ వ్యవధిలోనే మట్టిలో కలిసి పోతాయి. కొన్ని వారాల వ్యవధిలో అవి పూర్తిగా కరిగిపోయే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇది ప్లాస్టిక్‌కు వేల రెట్లు మంచిదని చెప్పవచ్చు. పేపర్ బ్యాగులు పునర్వినియోగ పరచదగినవే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యంతో కూడుకున్నవిగా కూడా ఉన్నందున వనరుల దుర్వినియోగం నివారించవచ్చు. ఇవి పాత కాగితాలతో తయారయ్యే అవకాశం ఉండడం వల్ల చెట్ల నరికివేతను కూడా తక్కువ చేస్తుంది. పేపర్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం కలుగుతుంది. స్వయం సహాయక బృందాలు, గృహ పరిశ్రమలు, చిన్న తరహా సంస్థలు పేపర్ బ్యాగుల తయారీలో పాల్గొనడం ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ మహిళలకు ఇది ఆదాయ మార్గంగా మారుతోంది. పేపర్ బ్యాగుల రంగం స్వయం ఉపాధికి అనువైనదిగా నిరూపిత మవుతోంది. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించాయి. కానీ నిషేధం అమలులో ఖచ్చితత్వం ఉండాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగితేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినియోగదారులు దుకాణాలకు వెళ్తున్నప్పుడు తమతో పేపర్ బ్యాగులు లేదా జ్యూట్ సంచులు తీసుకెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి. వ్యాపారులు కూడా పర్యావరణ హితం కోసం ప్రయత్నించి, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ సంచులనే అందించాలి. స్కూళ్లు, కాలేజీలు, సేవా సంస్థలు ఈ విషయంపై విద్యా సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఒక్కరి మార్పే ప్రపంచం మారడానికి తొలి మెట్టు. ఒక పేపర్ బ్యాగ్ ఉపయోగించడం చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ అదే సంచి ఒక చేపను, ఒక చెట్టును, ఒక ఊపిరి తిత్తును కాపాడే పరిణామంగా మారవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమంటే నిషేధించే ప్రయత్నం కాదు. అది మన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకునే చైతన్య బద్ధమైన నిర్ణయం. ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం ప్రతి మనిషికీ ఒక ప్రశ్న వేస్తుంది – మనం భూమికి మిత్రులమా? లేక శత్రువులమా లేక ముప్పులమా? ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి పేపర్ బ్యాగ్‌ను స్వీకరించడం ద్వారా మనం ప్రకృతి పక్షంలో నిలబడి, భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించగలమని ఈ దినోత్సవం స్పష్టంగా తెలియ జేస్తోంది.

## దేశాల పార్లమెంట్‌లలో మోడీ స్పీచ్

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నమీబియా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమీబియా, ట్రినిడాడ్, ఘనాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమీబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు.దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది.

## కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్









**కోహెడ :** శనిగరం గ్రామంలో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యతతో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందించారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లిలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాతి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేకమంది గొప్ప కవులు అనేక పద్యాలు రాశారని వాటిని కంఠస్థం చేసుకుని వాటి భావాలను అవగాహన చేసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదేవిధంగా ఆయా కవుల గొప్పతనాన్ని, దేశభక్తిని గుర్తుతెరిగి వారి స్ఫూర్తితో దేశ సేవకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, ఏడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, కోహెడ తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

**సిద్దిపేట :** గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ ఆవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

# వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి





**ఇంటి పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ఎలాంటి రోగాలు దరి చేరవు..**
**రాంపూర్,నగరం,గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని..**
**గ్రామాలలో పలు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**





**నిజాంపేట,జూలై11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా వ్యాప్తంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం చేపట్టామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం రాంపూర్, నగరం,గ్రామాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వర్షాకాలం నీటి నిలువ ఉన్నట్లయితే దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,చికెన్ గున్యా లాంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకం అని ఇండ్లలో పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ఎలాంటి రోగాలు దరిచేరమన్నారు.గ్రామాలలోని ప్రజలు ఇంటి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. అలాగే రాంపూర్,నగరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారందరూ ఇండ్ల నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 9వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 5వేల ఇండ్ల నిర్మాణ పనులు 60 శాతం వరకు ప్రారంభించారన్నారు.ప్రతి ఒక్కరూ బేస్మెంట్ పూర్తి చేసిన వారం రోజులలోనే ఫస్ట్ ఇన్స్టాల్మెంట్ కింద లబ్ధిదారుని ఖాతాలో లక్ష రూపాయలు జమ అవుతాయన్నారు.ఇందులో ఏలాంటి అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పగడ్బందీగా ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతుందన్నారు.అలాగే గ్రామంలో శానిటేషన్ పనులు మెరుగుగా జరగాలని శానిటేషన్ వారి కూడా ప్రభుత్వం జీతాలను అందించారన్నారు.ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్ఐ ప్రీతి ఎంపీఓ ప్రవీణ్,హౌసింగ్ ఏఈ సంధ్య కార్యదర్శులు హరిఫ్ హుస్సేన్,రాము చంద్రహాస్ ఏఎన్ఎం నిర్మల,ఆశా వర్కర్ స్వప్న, రాంపూర్ మాజీ సర్పంచ్ జెల్లా రజిత,లక్ష్మణ్ గౌడ్, నగరంమాజీ ఎంపిటిసి రవినాయక్,దేవేందర్ నాయక్,గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



**నిజాంపేట,జూలై11(సూర్యరేఖ)** మండలం బుచ్చురాజుపల్లి గ్రామంలోని ఎంపీయుపిఎస్ పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి జోగు అశోక్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 వేల స్పోర్ట్స్ యూనిఫామ్ సౌండ్ బాక్స్ తో పాటు స్పోర్ట్స్ కిట్లను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సాంగని యాదగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో విద్యార్థుల సంఖ్య పెంచాలని సంకల్పంతో యువత ముందుకు రావడం చాలా సంతోషమన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు యువత ప్రోత్సాహం ఎంత అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణగౌడ్,ఉపాధ్యాయులు రాజు గ్రామస్తులు ఎల్లేశం ఎల్లవ్వ, గ్రామ కార్యదర్శి రాములు బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల జనరల్ సెక్రెటరీ నరేష్ మహంకాళి,కాంగ్రెస్ యువజన నాయకులు వినోద్ ప్రభాకర్ నరసింహారెడ్డి రామావత్ సురేష్ లింగం,సంతోష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** పద్మ శ్రీఅవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘకాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కృషి అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్,గంధం నాగేశ్వరరావు నేమూరి మహేష్ గౌడ్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

**పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్**



**కామారెడ్డి,జూలై11(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకోవడం స్వాగతించాతగ్గ విషయమని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్ర ఆత్మక విషయమని ఆమె అన్నారు.బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్దామని స్పష్టం చేశారు.బీసీలకు ఓ సువర్ణ అవకాశం అని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.కాగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు బీసీల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు.అధికారంలో ఉండగా ఒక్కరోజు కూడా బీసీల గురించి మాట్లాడని కవిత అధికారం పోగానే బీసీలు గుర్తుకు వచ్చారా అని ఆమె కవితను నిలదీశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఆమె అన్నారు.కామారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంక మోగిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్లు డిపోలను తనిఖీ చేసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు..



**నిజాంపేట,జూలై11(సూర్యరేఖ)** మండలంలోని పలు గ్రామాలలో పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కల్లు డిపోలలో దాడులు నిర్వహించి తనిఖీ చేయడం జరిగింది.నిషేధిత మత్తు పదార్థాలు వాడిన లేదా గంజాయి సరఫరా జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాలు నిషేధంపై ఉక్కుపాదం మోపిందన్నారు.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం చల్మెడ గ్రామంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 500 ఈత చెట్ల మొక్కలను నాటారు. కల్తీకల్లు విక్రయించకుండా ప్రజలకు స్వచ్ఛమైన ఈతకల్లు అందించేందుకు ఈత చెట్ల మొక్కలను నాటామన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ,ఎస్ఐలను గౌడ కులస్తులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజేష్,ఎక్సైజ్ ఎస్ఐవిజయ్ సిద్ధార్థ,హరీష్,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.


## జింక మాంసం స్వాధీనం..

**టోలిచౌకిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి**




**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 11(సూర్యరేఖ)** విశ్వసనీయ సమాచారం మేరకు టోలిచౌకి పోలీసులు జింక తల మాంసం,రెండు కొమ్ములతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..యండికు చెందిన మొహమ్మద్ సిరాజ్ చార్మినార్‌లోని చౌక్ వద్ద ఒక తెలియని వ్యక్తి నుండి జింక తలను కొనుగోలు చేసి తన ఇంటికి తీసుకువచ్చాడని,కసాయి మొహమ్మద్ వసీం సహాయంతో దానిని ముక్కలుగా చేసారని సమాచారం అందుకున్న పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారన్నారు.తదుపరి చర్య కోసం వ్యక్తులను,జింక తల మాంసంను డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌కు అప్పగించామని తెలిపారు.

# బోనాలు నిర్వహించే ప్రతి ఆలయం వద్ద ఏర్పాట్లు





## ఉప్పల్ లో బోనాల చెక్కులు పంపిణీ..

### కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూలై 11(సూర్యరేఖ)** బోనాలు చేసే ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేయనున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బోనాలే ఇక్కడ ప్రజలకు ప్రాణాలని అభివర్ణించారు.ఉప్పల్ డివిజన్ లోని ఆలయాల నిర్వాహకులకు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి బోనాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.ఇంకా చెక్కులు రాని ఆలయాల నిర్వాహకులు వివరాలను తన దృష్టికి తేవాలని సూచించారు.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి చెక్కులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఉప్పల్ పోచమ్మ దేవాలయం బంగారు మైసమ్మ దేవాలయం న్యూశాంతినగర్ ఉప్పల్ ఈదమ్మ దేవాలయం పోచమ్మ దేవాలయం పద్మావతి కాలనీ,ఉప్పలమ్మ దేవాలయం గాంధీనగర్, నల్లపోచమ్మ దేవాలయం గాంధీనగర్,పోచమ్మ దేవాలయం మల్ల బస్తీ భారత్ నగర్,ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ హిల్స్,ఇష్ట ఐశ్వర్య ఉప్పలమ్మ తల్లి దేవాలయం ఉప్పల్ మెయిన్ రోడ్,బోపాన్ చెరువు కట్టమైసమ్మ దేవాలయం ఉప్పల్ బగాయత్, బంగారు మైసమ్మతల్లి శ్రీనగర్ కాలనీ భూలక్ష్మి దేవాలయం న్యూభారత్ నగర్,బంగారు మైసమ్మ దేవాలయం కావేరి నగర్,శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్,తదితర ఆలయాల నిర్వాహకులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బకారం లక్ష్మణ్,బిక్కుమల్ల అంజయ్య గుప్తా,ఈగ ఆంజనేయులు మందుములజగన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,గండు భాస్కర్ రెడ్డి గుమిడెల్లి నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,తుమ్మల దేవేందర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పాత తాలుక కేంద్రం దోమకొండ





**హైదరాబాద్ కు బస్ సౌకర్యం కోసం కృషి**

**మండల ప్రజలు,వ్యాపార వేత్తలు**

**కామారెడ్డి,జూలై11(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం బస్టాండ్ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మేడ్చల్ డిపో నుంచి దోమకొండ, బీబీపేట్ నుంచి హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని ఎందుకు బంద్ అయిందో అయోమయ స్థితిలో ప్రజలున్నారు.ప్రభుత్వాలు మారినా ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో మండల ప్రజలు నాయకులు స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు.గతంలో వేములవాడకు సిరిసిల్ల డిపో నుంచి బస్ సౌకర్యం ఉండడం వల్ల ప్రజలకు మంచి సౌకర్యం ఉండేది. అన్ని స్వార్థ పార్టీల రాజకీయ నాయకత్వ లోపం వల్ల బస్ సౌకర్యం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల రాజకీయ నాయకులు ఆలోచించి దోమకొండ నుంచి హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బస్తీ బాటలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి






## నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"బస్తీ బాట" కార్యక్రమంలో ప్రజల దగ్గరనుండి తెలుసుకున్న సమస్యలకోసం నిరంతరం కృషి చేస్తున్నామని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేశారు.శుక్రవారం ఉదయం పఠాన్ బస్తీలో మరొకసారి పర్యటించి మంచినీటి సమస్య పరిష్కారానికై అధికారులతో మాట్లాడడం జరిగింది. పఠాన్ బస్తీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్లు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. అవసరమైతే నూతన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్,అన్వర్ వెంకట్ ఇబ్రహీం,ఇస్రాత్ బనో స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పోరాటంతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది..

వరికుప్పల గంగాధర్.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై11(సూర్యరేఖ)**బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పోరాటంతోనే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంతో పాటు,రాజకీయ విద్య,ఉద్యోగ, కాంట్రాక్టులలో రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆర్డినెన్స్ ఇవ్వడం హర్షనియంగా బావిస్తూ బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వరికుప్పల గంగాధర్ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు వివిధ కుల సంఘాల తో సమావేశాలు నిర్వహించి ఇందిరా పార్కు వద్ద సభతో విస్తృతంగా పోరాటం నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగిందని పేర్కొన్నారు.

## దివంగత దేవర కరుణాకర్ కష్టకాలంలో నేనున్నానని వెన్ను తట్టిన వ్యక్తి..

ప్రభు పూజారి



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 11(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధి కార్యాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా దివంగత గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ను గురువుగా భావించి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి, శాలువా కప్పి ఆయన సేవ స్మృతులను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...ఎదుటి వ్యక్తికి కష్టమొచ్చిందంటే నేనున్నానని వెన్ను తట్టిన వ్యక్తి దివంగత గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ,సందేశ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ప్రజలకు ప్రాణ వాయువు అందించాలనే తలంపు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 11(సూర్యరేఖ)** వన మహెూత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి పలు రకాల మొక్కలు సమకూర్చ వలసిందిగా కోరుతూ హిందూ స్మశాన వాటికా అభివృద్ధి సమితి సభ్యులు,సంఘ సేవకులు జొన్నకుంటి మధుసూధన్,గోదా లక్ష్మీకాంత్ యాదవ్,అక్కెర శంకర్,లు అర్బన్ బయో డైవర్సిటీ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ సైదులును కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జొన్నకుంటి మధుసూధన్ బృందం మాట్లాడుతూ...రోజు రోజుకు కాలుష్యం పెరుగుతున్నతరుణంలో మనిషికి కొంతలో కొంత మేరకైనా ప్రాణ వాయువు అందించాలనే తపనతో గణేష్ ఘాట్ హిందూ స్మశాన వాటిక స్థలం,అన్నపూర్ణ ఐటీఐ గుడిమల్కా పూర్,కార్వాన్ పరిసర ప్రాంతాలలో ప్లాంటేషన్ డ్రైవ్‌లో మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.వన మహెూత్సవం ప్లాంటేషన్ డ్రైవ్‌లో పాల్గొనే స్థలాల జాబితాను అధికారి సైదులు అందజేశామని అయన వచ్చే వారం ఫీల్డ్ విజిట్‌కు రానున్నారని తెలిపారు.

సూర్య
శనివారం 12 జూలై 2025

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ బాధ్యత







**ముఖాముఖిలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే..**

**గాంధీ భవన్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మీడియా స్పీచ్ పాయింట్స్..**

**బెల్లంపల్లి,జూలై11(సూర్యరేఖ)** సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రతిరోజూ ప్రజా ప్రతినిధుల ప్రజా వినియోగం బృహత్తర కార్యక్రమం చేపట్టింది.ప్రజా వినతులపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల కోసం పాటుపడుతోంది.ప్రజా సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలన ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల కృషి చేస్తున్నారని తెలిపారు .ప్రజా భవన్ కేంద్రంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం,కృష్ణా నీళ్లకు సంబంధించి వాస్తవాలను వివరించే ప్రయత్నం చేశారు.బెల్లంపల్లి లో బుగ్గ టెంపుల్ కి రోడ్డు వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డిది,గతంలో ఎన్నడూలేని విధంగా నెన్నెల్ మండలంలో 30 కోట్లతో రోడ్లు వేయడం జరిగింది.కాజీపేట మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, బెల్లంపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక నిధుల కోసం సీఎం రేవంత్ రెడ్డికి విన్నావించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి,పోడు భూములు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి సహకారం ఉండటం లేదు.ఈ విషయంలో మంత్రి కొండ సురేఖ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం వస్తుంది





**మెదక్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య**

**కొల్చారం,జులై11(సూర్యరేఖ)** తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని మెదక్ జెడ్పి సీఈవో ఎల్లయ్య అన్నారు.శుక్రవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామం రైతు జగదీష్ రాజలింగం,పొలంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జడ్పీ సీ.ఈ.ఓసి హెచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు మరియు డ్రిప్పుకు 90 శాతం రాయితీలు ఇస్తుందని,వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ... ఈ ఫామ్ సాగుకు మెదక్ మెదక్ జిల్లాలోని నేలలు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటివరకు 1200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉందని,ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు.మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరంలో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులో నుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి.కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కౌడి పల్లి వ్యవసాయ ఉప సంచాలకులు వెంకటరాజ శేఖర్,కుల్చారం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి,ఉద్యాన అధికారి సంతోష్ వ్యవసాయ విస్తరణ అధికారులు,లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణరావు ఫినోలెక్స్ కంపెనీ ఏరియా మేనేజర్,ప్రతినిధులు,మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ జన సమితి సంబరాలు





**హైదరాబాద్,జూలై 11 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య అన్నారు.గాంధీనగర్ డివిజన్ జన సమితి అధ్యక్షుడు గుండెబోయిన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో అరుంధతినగర్ బస్తీలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నరసయ్య మహనీయులైన పూలే,అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ...గత కేసీఆర్ ప్రభుత్వం 32 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం చేసిందని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని,ఈ నిర్ణయంతో తెలంగాణలో సామాజిక విప్లవం రావడానికి నాంది పనికిందని అభిప్రాయపడ్డారు.బీసీలు సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి హెూదా పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జన సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ తెలంగాణ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్,నగర ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జైపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటయ్య కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్,అడిగిమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, నాయకులు సత్యనారాయణ రాజు,శ్రీకాంత్,బస్తీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.


## శ్రావణ మాస బోనాలకు సౌకర్యాలు కల్పించండి..

**జోనల్ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ జరగబోయే శ్రావణ మాస బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి కోరారు. రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి శ్రావణ మాస బోనాలకు కల్పించాల్సిన సౌకర్యాలను గురించి వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ లో శ్రావణ మాస బోనాలకు ప్రత్యేకత ఉందని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి జడ్సీకి వివరించారు.నగరంలో ఆషాఢ మాసంలో బోనాలను నిర్వహిస్తే ఉప్పల్ శ్రావణ మాసంలో బోనాలు జరుగుతాయన్నారు. బోనాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ లైట్లు,తాగునీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు.భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయిస్తామని జడ్సీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆహ్వానించిన నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ బృందం



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై11(సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గంలోని ఏడు గుడుల పోచమ్మ ఆలయంలో ఈ నెల 20వ తేదీన జరగనున్న ఆషాఢ మాస బోనాల ఉత్సవాలకు రావాలని కోరుతూ రాష్ట్ర మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వారి నివాసంలో నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ బృందంతో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బోనాల పండుగకు రావాలని ఆలయ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ అగర్వాల్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని బలోపేతం చేయాలి..

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం**

**జిల్లా అధ్యక్షులు సింగ్గిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై 11 (సూ ర్యరేఖ)** బీజేపీని సంస్థాగ తంగా బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సిం గ్గిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు.కొంపల్లి ఎస్ఎంఆర్ గార్డె న్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగ్గిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్యకార్య కర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, ఎమ్.ఎల్.సి బస్వరాజు సారయ్య బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి,కో-ఆర్డినేటర్స్ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతం బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు.బడుగు,బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా చేయాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిపించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి,కూన శ్రీశైలం గౌడ్,నియోజకవర్గ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, బండి రమేష్ కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలు పరిష్కరించాలి





**రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి..**
**బెల్లంపల్లి రజకవృత్తిదారుల సంఘం ఏర్పాటు..**
**తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య**

**బెల్లంపల్లి,జూలై11(సూర్యరేఖ)** రజక వృత్తిదారులు సమస్యలు పరిష్కంచాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య అన్నారు.శుక్రవారం రజక వృత్తిదారుల సమావేశం బెల్లంపల్లిలోని తాపీ మేస్త్రీ భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో రజక వృత్తిపై లక్షలాది కుటుంబాలు జీవన సాగిస్తున్నాయని సంక్షేమ పరంగా తగిన సహాయ సహకారాలు ప్రభుత్వం అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కులవృత్తి చేసుకోవడానికి తగిన ఆధునిక దోబిగాట్లు లేకపోవడం వలన రజక వృత్తిదారులు వృత్తి కోల్పోయి ఉపాధి దెబ్బతింటుందని తెలిపారు. మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మించాలని అదేవిధంగా రాజు యువ వికాస పథకం దరఖాస్తు చేసినటు వంటి రజకులందరికీ రుణాలు అందించాలని రజక వృత్తిదారుల అందరికి కూడా 50 ఏళ్లకే పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల పథకం రజకులలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.నేటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాలు రజకులపై జరుగుతున్న సామాజిక అణిచివేత దౌర్జన్యాల నుంచి అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం కూడా చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సంగేపు హనుమంతు,రాష్ట్ర కమిటీ సభ్యులు ముషికే చందు మంచిర్యాల పట్టణ అధ్యక్షులు పారుపల్లి శ్రీనివాస్,లింగాముర్తి,తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

బెల్లంపల్లి రజకవృత్తిదారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా తొటపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి వి.రవి ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి శివసాగర్ బొడ్డుపల్లి శైలజ,తిరుపతమ్మ కోశాధికారిగా లింగంపల్లి లావణ్య,సహాయ కార్యదర్శి కాలువ కనకమ్మ,ఆర్గనైజర్ కొత్తపల్లి రమణ, బొడ్డుపల్లి శ్రవణ్,మరో 8 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ మినీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన శేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.వ్యాయామం చేసిన తర్వాత కూర్చోవడానికి కార్పొరేటర్ సొంత ఖర్చుతో 3 బెంచీలను ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు వ్యాయాయం చేస్తేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని అన్ని పార్కుల ను ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ మాట్లాడుతూ. డివిజన్లోని అవసరమైన ప్రాంతాల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్ డాక్టర్ కె.జె.ఎన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.భూపాల్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఎం.యాదవ రెడ్డి, కోశాధికారి వెంకటస్వామి జైంట్ సెక్రెటరీ పాటిల్, సభ్యులు వేణుగోపాల్ జ్ఞాన స్వరూప్ రెడ్డి నరసింహారెడ్డి రత్నాకర్ రమేష్,శ్రీనివాస్,వెంకట్ నారాయణ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్‌లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం





**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** రానున్న బోనాల పండుగ,వినాయక చవితి పండుగల దృష్టిలో ఉంచుకొని రామంతపూర్ డివిజన్‌లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ప్రధాన రహదారులు దేవాలయాల వద్ద సిసి రోడ్లు,బిటి రోడ్లపై ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే,లింక్ రోడ్ల జాయింటింగ్ ఉన్న ప్రదేశాలలో కూడా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పండుగ సందర్భాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా ఆ యా పనులను చేపడుతున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మాట్లాడుతూ. పండుగల సందర్భంగా డివిజన్ ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందుగానే అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ.అశోక్ రెడ్డి, ఈ.ఈ. హరిలాల్,డి ఇ.నాగమణి,ఎఇ.సాయి కిరణ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ బీజేపీ నాయకులు వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 31వ తేదీకి బదులుగా ఆగస్టు 2వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం 55వ స్నాతకోత్సవం..

రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్






**రాజేంద్రనగర్,జూలై11 (సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం 55 వ స్నాతకోత్సవాన్ని జూలై 31వ తేదీ బదులుగా ఆగస్టు 2వ తేదీ( శనివారం) నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ స్నాతకోత్సవం జరగనుందని అయన వివరించారు.స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సూచనలు,అడ్మిట్ కార్డు,డ్రెస్ కోడ్ తదితర వివరాలు త్వరలో విశ్వ విద్యాలయ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచనున్నట్లు విద్యాసాగర్ పేర్కొన్నారు.

## హెచ్ పి పెట్రోల్ బంక్ లో వినియోగదాలకు వెండి నాణాల నజరానా..

**ఆఫర్ ప్రకటించిన బంక్ యజమాని రమేష్**




**మందమర్రి,జులై11(సూర్యరేఖ)** పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్,డీజిల్ పోసుకుంటున్న వాహన యజమానులకు బంక్ యజమాని కోంపల్లి రమేష్ కస్టమర్లకు వెండి నాణాల (సిల్వర్ కాయిన్స్) ఆఫర్లు ప్రకటించాడు.ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యజమాని కోంపల్లి రమేష్ మాట్లాడుతూ...హెచ్ పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డీజిల్ వినియోగం పెరగాలనే ఉద్దేశంతో కస్టమర్లకు ప్రతి నెల లక్కీడ్రా ద్వారా మూడు సిల్వర్ కాయిన్ లు ఇస్తామని ప్రకటించడం జరిగిందని,ఈ అవకాశం మూడు నెలల పాటు ప్రతినెల నిర్వహించబడుతుందని తెలిపారు.ద్విచక్ర వాహన యజమానులు ఐదు వందల రూపాయల పెట్రోల్, డిజిల్ కారు యజమానులు రెండు వేల రూపాయల పెట్రోల్ పోయించుకున్నట్లయితే ఆఫర్ కూపన్ ఇవ్వబడుతుందని,నెల పూర్తయిన తర్వాత లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసి సిల్వర్ కాయిన్,లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగానే గత నెల కూపన్లు తీసుకున్న కస్టమర్లకు శుక్రవారం లక్కీడ్రా తీయడం జరిగిందని తెలిపారు. ఈ ఆఫర్ మరో రెండు నెలల పాటు కొనసాగుతుందని,పెట్రోల్,డీజిల్ వాహన వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గురు పౌర్ణమిని పురస్కరించుకొని వై.శ్రీధర్ కు ఘన సన్మానం..



**రాజేంద్రనగర్,జులై11(సూర్యరేఖ)** గురుపౌర్ణమిని పురస్కరించుకొని తన రాజకీయ గురువును సన్మానించుకోవడం సంతోషంగా ఉందని బీజేపీ నాయకులు అన్నారు.తన రాజకీయ గురువు రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ను ఈ మేరకు సన్మానించడంతో వై.శ్రీధర్ ఆయనను అభినందించారు.జీవితంలో మంచిగా ఉండడం,న్మార్గంలో నడవడం ఉన్నత శిఖరాలకు అధిరోహించడంలో మనకు ఎల్లప్పుడూ సరైన సూచనలు సలహాలు ఇచ్చే గురువు పాత్ర చాలా కీలకమన్నారు.సన్మానంలో చేసిన వారిలో బండారి బాలకృష్ణ,ఈ.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్,జూలై 11(సూర్యరేఖ)** రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు.డివిజన్లోని మధురా నగర్ లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి కామాక్షి పురం ప్రధాన రహదారిలో సిసి రోడ్డు పైన ఏర్పడ్డ గుంతలను పూడ్చి వెయించారు. రాబోయే బోనాలు,వినాయక చవితి పండుగలను దృష్టిలో పెట్టుకొని రోడ్లను బాగు చేయాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ



కార్యక్రమంలో అధికారులు ఎస్.ఈ.అశోక్ రెడ్డి, ఈ.ఈ. హరిలాల్ ఏ.ఈ.సాయికిరణ్,డి.ఈ. నాగ



మణి బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ రవి లింగం సంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు





**కొల్చారం,జులై11(సూర్యరేఖ)** కొల్చారం మండలం రంగంపేట పాఠశాలలో మెదక్ పోలీస్ శాఖ వారు సైబర్ నేరాలపై మాదకద్రవ్యాల విని యోగంపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మెదక్ పోలీస్ శాఖ నుంచి వచ్చిన సురేందర్ తన అద్భుతమైన వాక్పటిమతో చక్కని పా టలతో సందర్భోచిత కథలతో పిల్లల్ని మంత్రము గ్ధుల్ని చేస్తూ సైబర్ నేరాల పైన,మాదకద్రవ్యాల పైన చక్కని అవగాహన కల్పించారు.విద్యార్థులు కూడా అద్భుతంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో రంగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇది విద్యార్థులకు అత్యంత ఉపయుక్త కార్యక్రమమని,చక్కని సమయస్ఫూర్తితో గొప్ప వాగ్ధాటితో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించిన సురేందర్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్ లో ప్రారంభించిన ఎస్ఈ.అశోక్ రెడ్డి





**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో శుక్రవారం జిహెచ్ఎంసి ఎస్ఈ.అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ...నేటి నుండి ప్రతి డివిజన్లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని ప్రారంభించామని అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో డివిజన్లోని పాత హెూల్స్ ని (రోడ్ల పైన గుంటలుగా మారిన) రోడ్లని స్పెషల్ టీంను ఏర్పాటు చేస్తూ డివిజన్లోని అన్ని రోడ్లను సిమెంట్ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,పలు కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వికాస్,రోషి రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి మనోజ్,మాణిక్ ప్రభు,సతీష్, కోకొండ జగన్ రామాంజనేయులు మధుసూదన్ రాజ్ జిల్లాల ప్రవీణ్ శ్యామ్,బంటి గౌడ్ ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ. హరిలాల్ డిఈ.వెన్నెల్ గౌడ్ ఏఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివరాంపల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం...

**శివరాంపల్లి,జూలై11(సూర్యరేఖ)** శివరాంపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఎన్ పీఏకాలనీ,వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం,హసన్ నగర్ విద్యుత్ పీటర్ పరిధిలో హసన్ నగర్,శివరాంపల్లి,ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో బాబానగర్,హసన్ నగర్,పహడి,ఎన్టీఆర్ నగర్,అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## తెలంగాణ అంతా పండుగ వాతావరణం ఉంది..

షబ్బీర్ ఆలీ



**కామారెడ్డి,జూలై11(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని ప్రభుత్వసలహా దారులు,మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు.బీసీలు సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారని వివరించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఖర్గే,రాహుల్ గాంధీ అందరూ వెనుకబడిన వర్గాల కోసం ఆకాంక్షించే నేతలన్నారు.కామారెడ్డిలో ఇచ్చిన మాట ప్రకారం మాట నెరవేరుస్తున్నామన్నారు.ఈ బీసీ డిక్లరేషన్ తన ఇంట్లో,తన నియోజక వర్గంలో జరగడం సంతోషకరమన్నారు.గతంలో ఒక మహిళ మంత్రిని చేయలేదని గుర్తు చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు మేలు చేయలేని ప్రతిపక్షాలు మాకు చెప్పేది ఏంటని ప్రశ్నించారు.కేసీఆర్ కంటే తానే సీనియర్ అంటూ వ్యాఖ్యానించారు.దమ్ముంటే తనతో చర్చకు రావాలన్నారు.సిగ్గు లేకుండా 2018లో బీసీలకు 34 నుండి 22 శాతానికి తగ్గించిన దరిద్రపు ప్రభుత్వం గత ప్రభుత్వమన్నారు.మండలిలో కేసీఆర్ నేను డైరెక్ట్ గా మాట్లాడుకునే వాళ్ళమని,బీసీలంటే కేసీఆర్‌కు చులకన అని అన్నారు. తాము కేసీఆర్ లాగా కాదని..బీసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధితో కాంగ్రెస్ పూనుకొని ఆర్డినెన్సు తెచ్చిందన్నారు.బీసీ ప్రజలారా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.మిగతా వారందరు సహకరించాలి...ఇలాటి అవకాశం మళ్ళీ రాదని,జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ టికెట్ ఎవరికిచ్చినా కచ్చితంగా పార్టీ కోసం ప్రచారం చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు.

## కుట్ర పూరితంగానే పేలుడు పదార్థాల కేసులో అరెస్ట్ చేశారు

**టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**కామారెడ్డి,జూలై11(సూర్య రేఖ)** రాజకీయ కుట్రలో భాగంగానే పేలుడు పదార్థాల కేసులు తనను అరెస్టు చేశారని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.తన అరెస్టు వెనక ఓ పెద్దమనిషి హస్తం ఉందని ఆరోపించారు.శుక్రవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఈ నెల 3 న జిల్లా కేంద్రంలో లభించిన స్టిక్స్ డిటో నేటర్స్ కేసులో తన పేరు చేర్చారని తెలిసి,ఈ నెల 5 న సిఐ నరహరికి ఫోన్ చేసి శ్రీవారి వెంచర్ 1800 ఎకరాలకు సంబంధించిన పత్రాలను పంపడం జరిగిందని అన్నారు.తన పేరు మీద ఇంచు భూమి కూడా లేదని సిఐకి తెలుపగా తిరిగి రాత్రి 8 గంటలకు సిఐ తనకు ఫోన్ చేసి స్టేషన్కు వచ్చి కలవాలని చెప్పడంతో వెంటనే వెళ్లానని తెలిపారు.తనను నేరుగా రాత్రి 12 గంటలకు బాన్సువాడ తీసుకెళ్లి ప్రాథమిక పాఠశాలలో కూర్చోబెట్టి మళ్లీ ప్రశ్నలు అడిగారని,అక్కడి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అరెస్టు చేసి రిమాండ్ చేస్తున్నామని అప్పుడు చెప్పారని అన్నారు.రాత్రి 3 గంటలకు బిచ్కుంద జడ్జి వద్ద హాజరు పరిచారని,ఉదయం 6 గంటలకు నిజామాబాద్ సబ్ జైలుకు తీసుకెళ్లారని వివరించారు.ఈ మొత్తం వ్యవహారం రాజకీయ కుట్రతో జరిగిందని ఆయన తెలిపారు.సోషల్ మీడియాలో ఓ మాజీ కౌన్సిలర్ తనపై ప్రచారం చేశారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఉద్దేశపూర్వకంగానే తనను ఈ కేసులో ఇరిగించారని ఆరోపించారు.రాత్రి 8 గంటలకు ఇంట్లో నుంచి తానే స్వయంగా పోలీసుల వద్దకు వెళ్లి పూర్తిగా వాళ్లతోనే ఉన్నానని ఎఫ్ఐఆర్ లో మాత్రం తాను తప్పించుకొని తిరుగుతున్నానని అశోక్ నగర్ వద్ద ఇద్దరు కానిస్టేబుల్ పట్టుకున్నారని పొందుపరచడం ఎంతవరకు సమంజసము పోలీసులు చెప్పాలని ఆయన అన్నారు.నాలాంటి వారి పట్లనే పోలీసులు ఇలా ప్రవర్తిస్తే సామాన్య ప్రజల పట్ల ఎలా ఉంటారోనని అనుమానం వ్యక్తం చేశారు.అరెస్టు రోజు తనను తానుగా వచ్చానా పట్టుకొని అరెస్టు చేశారా పోలీసులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తనపై భూమి లేదని తెలిసినా ఈ కేసులో చేర్చారని అన్నారు.ఇదంతా ఓ పెద్దమనిషి నడిపించారని చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు.ఈ విషయాన్ని పార్టీ హై కమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లాలని,పార్టీ తన పట్ల సానుకూలంగా ఉందని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.తన ఎదుగుదలను ఓర్వలేక తన ప్రతిష్టకు భంగపరిచిన వారికి ప్రజలు దేవుడు బుద్ధి చెప్తారని తెలిపారు.ఐపీఎస్ స్థాయి అధికారి తన పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని,పోలీసుల వ్యవహార శాలిపై నేరుగా ఐజికి ఫిర్యాదు చేయనున్నట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.పార్టీ నుండి సస్పెండ్ చేయాలని మీపై రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేశారా అని విలేకరులు ప్రశ్నించగా తాను ఏ తప్పు చేయలేదని తెలిపారు.తనపై కుట్రలు చేసిన పెద్దమనిషి అతని అనుచరులనో ఆధారాలతో సహా వారిపై పార్టీ హై కమాండ్కు ఫిర్యాదు చేస్తానని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు..?



అన్నదమ్ముల అనుబంధం ఏమాయే.!
సీసాతో పొడిచి అన్నను చంపిన తమ్ముడు..





**కొల్చారం,జులై11(సూర్యరేఖ)** మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు.. అన్నదమ్ముల బంధం ఏమాయే. ఒక్క పేగు పంచుకొని పుట్టిన అన్నదమ్ములే...ఆస్తి తగాదాల కోసం..అన్నా తమ్ముడు అనే తేడా లేకుండా...ఒకరికొకరు చంపుకునే రోజులు వస్తున్నాయి. అంటే దీనంతటికీ కారణం ఏమిటి..? ఆస్తి తగాదాలేనా అనేది ఆసక్తికరంగా మారుతుంది. నవమాసాలు మోసి కన్న తల్లికి,కన్న తండ్రికి దుఃఖమే మిగులుస్తున్నారు.ఈ ఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అంసన్ పల్లి గ్రామంలో గల కళ్ళు డిపో వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు తీసిన వీడియో కొల్చారం మండలంలోని అన్ని గ్రూపులలో వైరల్ గా మారింది. కొల్చారం మండలం అంసాన్ పల్లి వసురం తండాకు చెందిన రామవత్ మంఖ్య (45),అతని సోదరుడు మోహన్ గ్రామంలోని కళు ్ళ డిపో వద్ద ట్రాక్టర్ అదే డబ్బుల కోసం ఇద్దరి మధ్య గొడవ జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.దీంతో మద్యం మత్తులో ఉన్న మోహన్ కళ్ళు సీసాతో మెడపై పొడిచి చంపాడని అక్కడ చూసినవారు తెలిపారు.చనిపోయిన తర్వాత కూడా మంఖ్య తలక్ చేతి రుమాలతో ఉరివేసి కొట్టినట్లు తెలిపారు.చికిత్స నిమిత్తం 108 ఆస్పత్రికి తరలించగా అప్పటిక అతను చనిపోయినట్లు వైద్యులు తెలిపారని పోలీసులు తెలిపారు.సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్,కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ పరిశీలించారు.నిందితుడు మోహన్ కొల్చారం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్లు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

# లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన ఉప్పల్ బగాయత్ అసోసియేషన్ సభ్యులు



**ఉప్పల్,జూలై11(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్ ఎండిఏ లేఔట్ లోని పలు సమస్యలపై అదే విధంగా రైతుల దగ్గర నుంచి భూమి సేకరించి లేఔట్ చేసే సమయంలో ప్రజల సౌకర్యార్థం పలు సౌకర్యాలను కల్పిస్తామని హెచ్ఎండిఏ వారు హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం లేఔట్ చేసి పట్టాదారులకు ప్లాట్లు కేటాయించి మిగిలిన ప్లాట్లను హెచ్ఎండిఏ వేలం ద్వారా వేలకోట్లు సంపాదించుకొని సౌకర్యాలను కల్పించకుండా ఇచ్చిన హామీలను విస్మరించారు. భగాయత్ లో నివసిస్తున్న ప్రజలకు కనీస అవసరాలు తీర్చకుండా కల్పిస్తామన్న సౌకర్యాలు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ వారికి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్యలు సౌకర్యాల గురించి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా హెచ్ఎండిఏ వారు లేఅవుట్ ఫైల్ ను జిహెచ్ఎంసి వారికి అప్పగించడం జరిగిందని,లేఅవుట్లో ఏ సమస్యలు ఉన్నా మీరు జిహెచ్ఎంసి వారిని సంప్రదించాలని హెచ్ఎండిఏ వారు చెప్పడం జరిగింది. అదేవిధంగా అసోసియేషన్ వారు పలుసార్లు జిహెచ్ఎంసి వారిని సంప్రదించగా వారు మాకు సంబంధం లేదు మా దగ్గర నిధులు లేవని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ భగాయత్ వాసుల ఇబ్బందులను పట్టించుకోని పరిస్థితి. కానీ జిహెచ్ఎంసి వారేమో లేఔట్ లో కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారి దగ్గర నుంచి హౌస్ పర్మిషన్ టాక్స్ రూపంలో లక్షల రూపాయల పన్ను వసూలు చేస్తున్నారు.ఈ విధంగా ప్లాట్ల అమ్ముకొని హెచ్ఎండి వారు కోట్లు సంపాదించుకున్నారు. జిహెచ్ఎంసి వారేమో 5.5 కోట్లు టాక్స్ ల రూపంలో సుమారు 2 కోట్ల రూపాయలు హౌస్ పర్మిషన్ రూపంలో సంపాదించుకుంటున్నారు. కానీ సమస్యలు, సౌకర్యాల దగ్గరకు వచ్చేసరికి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తుండడం ఆశ్చర్యానికి గురవుతున్న సందర్భంలో కొంతమంది న్యాయ నిపుణుల సూచనల మేరకు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి అసోసియేషన్ వారు హెచ్ఎండిఏ వారికి అదేవిధంగా జిహెచ్ఎంసి వారికి విన్నవించుకున్న పలు వినతి పత్రాలు అదేవిధంగా పలు నిరసన కార్యక్రమాలను లిఖితపూర్వక వాంగ్మూలం ద్వారా హెచ్ఎండిఏ మరియు జిహెచ్ఎంసిని జతచేస్తూ లోకాయుక్త లో గత సంవత్సరం 2024లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఆ ఫిర్యాదుతో కేసు నంబర్163 0/24/ 1 క్రింద మొదటి వాయిదాలో 29/4/20 25 న జిహెచ్ఎంసి వారికి లోకాయుక్త కోర్టు వారు నోటీసులు జారీ చేయడం జరిగింది.దానికి అనుగుణంగా జిహెచ్ఎంసి వారు 429 ఎకరాల లేఅవుట్ కు నామమాత్రపు పారిశుద్ధ్య కార్మికుల ను నియమించి రోడ్లను శుభ్రపరచడం గమనార్హం. అదేవిధంగా శుక్రవారం రెండో వాయిదాకు అసోసియేషన్ వారిని స్వయంగా లోకాయుక్త కోర్టులో హాజరై వారి సమస్యలను వివరించాలని ఆదేశించిన సందర్భంలో అసోసియేషన్ వారు లోకాయుక్త కోర్టులో హెచ్ఎండిఏ కల్పిస్తామన్న సౌకర్యాలను అదేవి ధంగా భగాయత్ వాసులు ఎదుర్కొంటున్నటు వంటి అనేక తీవ్ర సమస్యల ను వివర్ణాత్మకంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి,సభ్యులు వక్కంటి శ్రీనివాస రావు సంగమేశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి గిరి రామకృష్ణ, సుభాన్ రెడ్డి,బంగ్లా శ్రీనివాస్ రెడ్డి శ్రీహరి,నరేంద్ర చౌదరి,చిరంజీవి,కొత్త అంజిరెడ్డి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ లో ఉన్నవారికి ఒక విధంగా,లేని వారికి ఒక విధంగా జీతం ఇస్తున్నారు

### మజ్దూర్ యూనియన్ నాయకులు

### గత నాలుగు రోజుల నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి కంపెనీ గేటు ముందు నినాదాలు

### పట్టించుకోని యాజమాన్యం




**చేగుంట,జూలై11(సూర్యరేఖ) :** చేగుంట మండల పరిధిలోని వడియారం గ్రామంలో గల అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ కంపెనీలో కార్మికులకు వేతన ఒప్పందంలో కంపెనీ యాజమాన్యం మొండివైఖరి వివరించుకోవాలని మజ్దూర్ యూనియన్ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సంగారెడ్డిలో గల లేబర్ కమిషనర్ ముందు ఎన్ని నోటీసులు ఇచ్చిన కంపెనీ యజమాన్యం వేతన ఒప్పందం గురించి చర్చకు రాకుండా గత 15 నెలల నుండి 69 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని,ఇందుకు నిరసనగా గత నాలుగు రోజుల నుండి నల్లబ్యాడ్జీలు ధరించి కంపెనీ గేటు ముందు నినాదాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు.యాజమాన్యం రెండు విధాలుగా అవలంబిస్తుందని,యూనియన్ లో ఉన్నవారికి ఒక విధంగా జీతం,యూనియన్ లో లేని వారికి ఒక విధంగా జీతం ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కంపెనీ వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాలలో,యాసిడ్ వాటర్ వచ్చి పొలాలు చాలా నాశనం అవుతున్నాయి.రైతులు వచ్చి పరిశ్రమ ముందు అనేక మార్లు పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడారు.పరిశ్రమ యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ,కె.నర్సింలు,రాజ్ కుమార్,రామకృష్ణ,ఎన్.శ్రీనివాస్,చవాన్ సురేష్,కుమార్,నవీన్ యాదవ్,పెద్దకృష్ణ,సునీల్ పాస్వాన్,శ్రీను,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన డాక్టర్ శివదయాల్..



**రామయంపేట,జూలై11(సూర్య రేఖ)**రామాయంపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గైనకాలజిస్ట్ పిడియాస్టిషన్ డాక్టర్ల కొరత ఉందని,త్వరలో డాక్టర్ల కొరత లేకుండా డాక్టర్లను భర్తీ చేసే విధంగా చూస్తామని తెలిపారు.ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు ఆస్పత్రి సిబ్బంది సమయానికి విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు.హెల్త్ సెంటర్లో అన్ని రికార్డులను ఆయన పరిశీలించినట్లు తెలిపారు.ప్రజలకు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించే దిశగానే పనిచేయాలని ఆయన సూచించిన్నట్లు తెలియపరచారు.ఆయన వెంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ లింబాద్రి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థినిలకు స్పాట్ అడ్మిషన్స్




**రామాయంపేట,జూలై11(సూర్య రేఖ)** తెలంగాణ సాంఘిక సంక్షేమ మెదక్ మహిళ డిగ్రీ కళాశాల రామాయంపేట పట్టణంలో నడుపుతున్న నేపథ్యంలో ఎస్సీ విద్యార్థినిలకు,మొదటి సంవత్సరంకు గాను కళాశాలలో బిజెడ్సి,ఎంజెడ్సి,ఎంపీసీ,ఎంపీసీఎస్,ఎంఎస్సీఎస్,బీకాం,సిఎ,బిఏ కోర్సుల లో ప్రవేశాలకు ఖాళీగా ఉన్న ఎస్సీ అభ్యర్థినిల సీట్లకు ఆసక్తిగల విద్యార్థినిలు నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చునని కళాశాల ప్రిన్సిపల్ కె.శిరీష మీడియా సమావేశంలో తెలిపారు.పూర్తి వివరాలకు 79950106 78 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయునిలు,ఉచిత పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి రోజు నాణ్యమైన భోజనం,అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చెందిన ఎస్సీ విద్యార్థినీలు ఈ,అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం,బీసీల రిజర్వేషన్ లను స్వాగతిస్తున్నాం

### మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం



**రామయంపేట,జూలై11(సూర్య రేఖ)** స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకు ఇస్తామని ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు పోతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో శుభ సూచనమని హర్షం వ్యక్తం చేస్తున్నామని మా బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రభుత్వానికి మేము కూడా మద్దతుగా ఉండి ముందుకు నడిపిస్తామని తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.ఇది తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమేనని రాబోయే కాలంలో బీసీలకు ఓటు చైతన్యంతో ముందుకు నడిపిస్తామని అమాయకులైన బీసీలకు ఓటు చైతన్యం లేకనే బీసీ రాజ్యం స్థాపించడంలో వెనుకబడి ఉన్నామని తెలియజేస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వంతో కలిసి రిజర్వేషన్లు సాధించి చట్టసభలో కూడా సాధించి ముందుకెళ్తామని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా కోశాధికారి సుంకోజ్ దామోదర్,రామాయంపేట మండల బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు అల్లడి వెంకటేష్ రామాయంపేట పట్టణ అధ్యక్షులు రెడ్డమైన నరేష్,రేవల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో భారీగా గంజాయి పట్టివేత







**ఒడిశా నుంచి పూణెకు సరఫరా..రాజేంద్రనగర్ లో రూ.60 లక్షల 108 కేజీల గంజాయి పట్టివేత**

**రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,జూలై11(సూర్యరేఖ)** నగర శివారు రాజేంద్రనగర్ లో భారీగా గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి విశాఖపట్నం మీదుగా పూణెకు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఓఆర్ఆర్ పైన రాజేంద్రనగర్ జోన్ ఎస్.ఓ.టి పోలీసులు పట్టుకున్నారు.ఐదు మంది మగవాళ్లతో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మీడియాకు వివరాలను వెల్లడించారు. పూణేకి చెందిన ప్రశాంత్ గణేష్,లత గణేష్ జాదవ్, సచిన్ దిలీప్ రోహన్,రాహుల్ బాబురావు గౌరవ్ నాటేకర్,లు ఒక ముఠాగా ఏర్పడి రెండు కార్లలో ఒడిశా నుంచి పుణెకు గంజాయిని రాజేంద్రనగర్ అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా తరలిస్తున్నారు.పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్ 17 దగ్గర గంజాయి తరలిస్తున్న రెండు కార్లను కాపు కాసి పట్టుకుని రెండు వాహనా లను తనిఖీలు చేసి నింది తులను అరెస్ట్ చేశారు. రెండు కార్లు,వీరి నుంచి రెండు కిలోల చొప్పున 54 ప్యాకెట్లలో ఉన్న 60 లక్షల విలువచేసే108 కేజీల గంజాయి,6 సెల్ ఫోన్లు,రూ.9,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. నిందితుల్లో ప్రశాంత్ గణేష్,సచిన్ దిలీప్,రాహుల్ బాబురావు,గౌరవ్ నాటేకర్ నేరచరిత్ర కలిగి ఉన్నారని మహారాష్ట్రలో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.ఏ-1గా ఉన్న ప్రశాంత్ గణేశ్ పసల్కర్ పై కోదాడ పోలీస్ స్టేషన్ లో గంజాయి సరఫరా చేస్తున్న కేసులలో నిందితుడుగా ఉన్నారు.వీరు ఒడిశాలో 2500కు కిలో చొప్పున గంజాయి కొనుగోలు చేసి పుణేకు తరలించి అక్కడ 20 వేలకు పైగా కిలో విక్రయిస్తు న్నారని డీసీపీ వెల్లడించారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కె.ఎస్ రావు, రాజేంద్రనగర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, రాజేంద్రనగర్ ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో,రాజేంద్రనగర్ ఎస్ఓటీ ఇన్స్పెక్టర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలకు తావులేదు..

**రాత్రి పగలు తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడే కరెంటు కట్..**


**కార్యాలయాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు..**

**వినియోగదారులు బ్యాంకులలో రోజంతా వేచి ఉండవలసిన దుస్థితి..**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై 11(సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్ లో ఆసిఫాబాద్ నిర్మల్ మంచిర్యాల జిల్లాలలో కరెంటు కోతలు ఎప్పుడు పడితే అప్పుడే కొనసాగుతున్నాయి.దీనితో బ్యాంకు సిబ్బంది,ప్రైవేట్ కార్యాలయాలలో వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కరెంటు పోయినప్పుడు గంటల తరబడి రాకపోవడంతో బ్యాంకులలో అధికారులతో పాటు వినియోగదారులు సైతం గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుంది.బ్యాంక్ అధికారులు 6 గంటలకు ముగించుకోవలసిన పని కరెంట్ కోతల వలనరాత్రి 10 అయినా వారి పనులు పూర్తవడంలేదని,ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు కోతలు ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొన్ని బ్యాంకులలో ఏసీలు ఫ్యాన్లు సైతం పనిచేయక అధికారులతో పాటు వినియోగదారులు సైతం కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ప్రైవేటు వ్యాపారస్తులు ఇండ్లలో రాత్రి కరెంటు గంటల తరబడి పోవడంతో సరైన నిద్రలేక విష్ణ క్రిమలతో పిల్లలకు గాలిపడుతూ 30 సంవత్సరాల వెనుకకు వెళ్లిన పరిస్థితి ఏర్పడుతుంది.గతంలో బీ ఆర్ఎస్ అధినేత కేసిఆర్ కాంగ్రెస్ పరిపాలనలోకి వస్తే కరెంట్ తీగల పైన బట్టలు ఉల్లార పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పిన మాట ఈ కాంగ్రెస్ పరిపాలనలో అదే జరుగుతుండడంతో కెసిఆర్ మాటలను గుర్తు తెచ్చుకుంటన్నారు.ఈ తతంగం ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో బీ ఆర్ఎస్ వైపై ప్రజలు మొగ్గుచూపుతున్నట్టు ఊహగానాలు వినిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డి సర్కారీ ఇప్పటికైనా ఫ్రీ కరెంట్ తీసివేసి 24 గంటల కరెంటు అందించాలని పలువురు కోరుతున్నారు.కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 24 గంటల్లో ఐదు నిమిషాలు కూడా కోతలేని కరెంటు అందుతుంటే రేవంత్ రెడ్డి హయాంలో కరెంటు కోతలతో రైతులు, ప్రజలు,అధికారులు,వ్యాపారస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

# బోనాల ఉత్సవాలకు హాజరు కావాలి





**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లను ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జులై11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జరగబోయే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి,మహేశ్వరం శాస నసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లను మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కోరారు.ఈ మేరకు శు క్రవారం మాజీ మంత్రిని డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలతో వెళ్లి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..ఈ నెల 13,20వ తేదీన జరగబోయే బోనాల పండగకు అమ్మవార్ల ఆశీర్వాదాలు తీసుకోవడానికి రావాలని మాజీ మంత్రిని ఆహ్వానించామన్నారు.ఈ మేరకు సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.సబితా రెడ్డిని ఆహ్వానించిన వారిలో యూత్ అధ్యక్షులు అక్కేం రఘుయాదవ్,సోమ శ్రీనివాస్ గుప్తా,ఎడ్లకాడి సూర్యం మైసిరెడ్డి,కొంపల్లి జగదీష్,ప్రవీణ్,జి. రాజు భూదేవికుమార్,సునీల్,సురేష్ ముదిరాజ్, దుర్గాప్రసాద్,మల్లేష్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ మెదక్ జిల్లా నూతన అధ్యక్షునిగా మహమ్మద్ ఖదీర్



**రామాయంపేట,జూలై11(సూర్య రేఖ)**భారత కమ్యూనిస్టు పార్టీ 25 మహాసభలు నర్సాపూర్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శులు ప్రకాష్ రావు, దయానంద రెడ్డి,సీపీఐ జిల్లా కార్యదర్శి ఖాలెక్,లా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడిగా రామాయంపేట పట్టణానికి చెందిన మహమ్మద్ ఖదీర్ నియామితులయ్యారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా విధులు నిర్వహించి రాజిరెడ్డి శుక్రవారం పదవీ విరమణ పొందగా అదే స్థానంలో మహమ్మద్ ఖదీర్ నూతన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ ఆశయాలను,లక్ష్యాలను ఆమోదిస్తూ,నిబంధనావళి ప్రకారం నడచుకొంటూ,పార్టీ నిర్ణయాలను విశ్వాసపాత్రంగా అమలుపరుచుటకు అంగీకరిస్తానని,కమ్యూనిస్ట ఆదర్శాలకు అనుగుణంగా వుంటూ కార్మికవర్గ శ్రామిక ప్రజ,దేశ ప్రయోజనాల పరిరక్షణలో నిస్వార్థసేవకు,పోరాటానికి అంకితమై సర్వదా వ్యక్తిగత ప్రయోజనాలకన్నా పార్టీ ప్రయోజనాలు మిన్నగా ఎంచి,కృషి చేస్తానని,ఈ అవకాశమిచ్చిన పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీలో డెంగ్యూ పాజిటివ్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు



**బెల్లంపల్లి,జూలై11(సూర్య రేఖ)** బెల్లంపల్లి,టేకుల బస్తీలో డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్,డాక్టర్ సుచరిత డాక్టర్ సౌజన్య లు బస్తీవాసులకు డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ మాట్లాడుతూ..వర్షాకాలం నేపథ్యంలో దోమకాటుతో వచ్చే ఈ వైరల్ వ్యాధిని ప్రారంభంలో గుర్తించి,సరైన చికిత్స అందిస్తే ప్రమాదం ఉండదన్నారు.లేదంటే వ్యాధి ముదిరి ప్రాణాల కే ప్రమాదంగా మారవచ్చన్నారు.అందుకే వైరల్ ఫీవర్ లక్షణాలు ఉంటే కచ్చితంగా వైద్యుల సలహాతో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.హెల్త్ క్యాంపులో డాక్టర్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం..

**తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం..**

**రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం..**

**జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**



**కొల్చారం,జులై11 (సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగు పెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా,ఉద్యోగం,రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే..2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# 'సూపర్‌మ్యాన్' సినిమాకు సెన్సార్ కట్స్





సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

# రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్
## కాకపోతే ఓ ట్విస్ట్!

సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.



# పెళ్లి అంటేనే భయమేస్తోంది



ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

"నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత"

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

"పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది"

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

"మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం" అని శ్రుతి వివరించారు.

# ఓటీటీలోకి 'కలియుగం-2064'

ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కలియుగం-2064' ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో 'కలియుగం-2064'ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.



# బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,